మహబూబ్‌నగర్‌కు మరో బైపాస్

- కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి మహబూబ్‌నగర్ ఎంపీ, ఎమ్మెల్యేల వినతి

మంత్రి నితిన్ గడ్కరీకి వినతిపత్రం అందజేస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ, మార్చి 20: మహబూబ్‌నగర్ పట్టణానికి మరో బైపాస్ రోడ్డు సౌకర్యం కల్పించాలని మహబూబ్‌నగర్ ఎంపీ అరుణ, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కోరారు. గురువారం ఢిల్లీలో కేంద్ర రోడ్లు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కలిసి వినతిప త్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహబూబ్‌నగర్ కార్పొరేషన్‌గా రూపాంతరం చెందడంతోపాటు నలుమూలలా వేగంగా విస్తరిస్తోందన్నారు. పట్టణం నట్టనడిబొడ్డున అతిపెద్ద సూపర్ స్పెషాలిటీ దవాఖాన ప్రారంభం కానుందని తెలిపారు. రెండు నేషనల్ హై వేలు జిల్లా మీదుగా వెళ్తున్నాయని, వ్యవసాయ ఉత్పత్తుల రవాణా, పరిసర ప్రాంత గ్రామా ల నుంచి ప్రజల రాకపోకల తాకిడి అధికంగా ఉంటుందన్నారు. కేంద్ర మం త్రి సానుకూలంగా స్పందించినట్లు, త్వర లో పట్టణానికి మరో బైపాస్ రోడ్డు రానుందని ఎంపీ, ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లురవి పాల్గొన్నారు.

బడ్జెట్ ప్రతుల దహనం

నారాయణపేట టౌన్, మార్చి 20 : రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి అంతంత మాత్రంగానే నిధులు కేటాయించడంపై పీడీఎస్‌యూ నేతలు నిరసన తెలిపారు. గురు వారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని సత్య నారాయణ చౌరస్తాలో బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సాయికుమార్ మాట్లాడుతూ అస్లెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేసి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకుందని మండిప డ్డారు.

నేటి నుంచి 'పది' పరీక్షలు ప్రారంభం

- మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో హాజరుకానున్న మొత్తం 20,406మంది విద్యార్థులు

మహబూబ్‌నగర్ కలెక్టరేట్/నారాయణపేట రూరల్/మక్తల్/దేవరకద్ర/మిడ్జిల్, మార్చి 20 : ఈనెల 21వ తేదీ నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు పదో తరగతి పబ్లిక్ పరీక్షలు కొనసాగనున్నాయి. ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. భౌతిక శాస్త్రం, జీవశాస్త్రం పరీక్షలు మాత్రం ఉదయం 9:30 నుంచి ఉదయం 11 గంటల వరకు మాత్రమే ఉంటాయి. మహబూబ్‌నగర్ జిల్లాలోని పరీక్ష కేంద్రాల్లో అన్ని వసతులను జిల్లా విద్యా శాఖ అధికారి ప్రవీణ్‌కుమార్ పరిశీలించారు. కొన్ని కేంద్రాల్లో మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేలా చర్యలు చేపట్టాలని ఆయన సంబంధిత అధికారులకు సూచించారు. మహబూబ్‌నగర్ జిల్లాలో 60 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా మొత్తం 12,769మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. అందులో బాలురు 6,543, బాలికలు 6,226 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారు. నారాయణపేట జిల్లాలో 39 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా మొత్తం 7,637మంది విద్యార్థులు పది పరీక్షలకు హాజరుకానున్నారు. అందులో బాలురు 3,586, బాలికలు 4,051 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారు. ఆయా పరీక్ష కేంద్రాల్లో పరీక్షల నిర్వహణకు గానూ 39 మంది సీఎస్‌లు, 45మంది డీవోలు, 1024మంది ఇన్విజిలేటర్లను నియమించారు. ఈ సందర్భంగా పేట డీఈవో గోవిందరాజులు గురువారం పేటలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను సందర్శించి పరీక్షల నిర్వహణపై అధికారులకు, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. మక్తల్ మండలంలో పదో తరగతి పరీక్షలు రాసేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశామని మక్తల్ ఎంఈవో అనిల్‌గౌడ్ అన్నారు. గురువారం అయన విలేకరులతో మాట్లాడుతూ మక్తల్ మండలంలో 6 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయగా పరీక్షా కేంద్రాల వద్ద మక్తల్ సీఐ రామలాల్, ఎస్సై భాగ్యలక్ష్మిరెడ్డి ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశామన్నారు. మక్తల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 250మంది విద్యార్థులు, జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో 250 మంది, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 280, కేరళ పబ్లిక్ స్కూల్లో 180, బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్లో 160, అక్షర హైస్కూల్లో 270 మంది విద్యార్థులు పరీక్ష రాసేందుకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 63 మంది ఇన్విజిలేషన్స్ చేయుటకు ఉపాధ్యాయులను నియమించామన్నారు. శుక్రవారం నుంచి ప్రారంభమయ్యే పదో తరగతి పరీక్షలకు ఆయా పరీక్షా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు దేవరకద్ర ఎంఈవో బలరాం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో మొత్తం 3 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని, పరీక్షలకు మొత్తం 681 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. అలాగే మిడ్జిల్ విద్యార్థులు ఎలాంటి అపోహలు, భయాందోళనకు గురికాకుండా పది పరీక్షలు మంచిగా రాయాలని ఎంఈవో వెంకట య్య అన్నారు. మిడ్జిల్ మండల కేంద్రంలోని పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతులు ఏర్పాటు చే శామని ఎంఈవో తెలిపారు. మొత్తం 347మం ది విద్యార్థులకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రంలో 200మంది విద్యార్థులు, చైతన్యభారతి ఉన్నత పాఠశాలలో 147 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు ఎంఈవో తెలిపారు.

పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

మహబూబ్‌నగర్ కలెక్టరేట్ : 24 పేజీల బుక్‌లెట్‌లను పరిశీలిస్తున్న డీఈవో ప్రవీణ్‌కుమార్

నారాయణపేటరూరల్ : సూచనలిస్తున్న డీఈవో గోవిందరాజులు

ప్రార్థనలో పాల్గొన్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

విద్యార్థులకు క్రమ శిక్షణ చాలా ముఖ్యం

- మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మాగనూరు, మార్చి 20 : విద్యార్థులకు చదువుతోపాటు క్రమ శిక్షణ కూడా అంతే ముఖ్యమని భావించి ఉపాధ్యాయులు విద్యాబోధన చేపట్టాలని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. మండల కేంద్రంలోని నల్లగట్టు సమీపంలోని కస్తూర్బా బాలికల వసతి గృహాన్ని గురువారం ఉదయం 8:50గంటలకు ఎమ్మెల్యే వాకిటి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎమ్మెల్యే వచ్చే సమయానికి విద్యార్థులు ఇష్టానుసారంగా ఆడుతూ ఉండడం చూసి చదువుతోపాటు క్రమశిక్షణ కూడా విద్యార్థులకు అంతే ముఖ్యమని ఎమ్మెల్యే అక్కడున్న ఉపాధ్యాయులకు సూచించారు. వసతి గృహంలో విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఉదయం ప్రార్థనలో పాల్గొన్నారు. ప్రార్థన సమయంలోపు ప్రతి ఉపాధ్యాయుడు హాజరుకావాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు గణేశ్‌కుమార్, ఉపాధ్యాయులు, నాయకులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

- కలెక్టర్ విజయేందిరబోయి

జడ్చర్ల : పోచమ్మగడ్డతండా వద్ద ఎండిపోయిన వరిపైరును పరిశీలిస్తున్న పాలమూరు కలెక్టర్

జడ్చర్ల, మార్చి 20 : వేసవికాలం దృశ్య గ్రా మాలు, పట్టణాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ విజయేందిరబోయి అధికారులను ఆదేశించారు. గురువారం జడ్చర్ల తాసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ, ఇరిగేషన్, మిషన్‌భగీరథ, వ్యవసాయశాఖ, పీఆర్, ఏపీవోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తాగునీటి సమస్య, విద్యుత్, పంటల పరిస్థితి తదితర అంశాలపై సమీక్షించారు. జడ్చర్ల మండలంలో మంచినీటి సమస్యలేదని అధికారులు కలెక్టర్‌కు తెలిపారు. మల్లెబోయిన్‌పల్లి పంప్ హౌస్ వద్ద అదనపు పంపుసెట్ ఏర్పాటు చేస్తున్నామని వారంరోజుల్లో పనులు పూర్తి చే యనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మంచినీరు, విద్యుత్ సరఫ రా, పంటల పరిస్థితిపై సమీక్షలు నిర్వహించి తగ్గిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మండలంలో వరిసాగు విస్తీర్ణం, భూగర్భజలాలు ఇంటి పంటలు ఎండిపోయిన వివరాలను వ్యవసాయ శాఖ అధికారులు తెలుసుకోవాలన్నారు. మండలంలో చెరువులు, కుంటలు అక్రమణలకు గురి కాకుండా రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు తనిఖీ చేసి చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. మామిడికుంట ఎఫ్‌టీఎల్, ఇతర చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ హద్దులు ఏర్పాటు చేసి ఆక్రమణ చేయకుండా చూడాలన్నారు. ఎల్‌ఆర్ఎస్ దరఖాస్తుదారులు ఈనెల 31వ తేదీలోగా ఫీజు చెల్లించి 25శాతం రాయితి పొందే అవకాశం వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం జడ్చర్ల మండలంలోని పోచమ్మగడ్డతండాలో రైతు బీక్యా వరిపొలాన్ని కలెక్టర్ పరిశీలించారు. కార్యక్రమంలో తాసీల్దార్ నర్సింగరావు, డీఏ ఆంజనేయులు, ఎంపీడీవో విజయకుమార్, ఏ వో గోపినాథ్, ఎంపీవో సరిత, మొగులాల్, అధికారులు ఉన్నారు.

ఏజెంట్ల నియామకం చేపట్టాలి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, మార్చి 20 : బూత్‌లెవల్ ఏజెంట్ల నియామకం చేపట్టి అం దుకు సంబంధించిన జాబితా సమర్పించాలని కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. గురువా రం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధులు, జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితా ఎప్పటికప్పుడు తాజాగా ఉండేలా మార్పులు, చేర్పులకు రాజకీయ పార్టీలు సహకరించాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ఆన్‌లైన్‌లో రోజువారి ఓటరు నమోదు, మార్పులు, చేర్పులకు సంబంధించిన ఫారం 6, 7, 8ల పరిష్కారం, డూప్లికేట్ ఓటర్ల తొలగింపు, బూత్‌లెవల్ ఏజెంట్ల నియామకం తదితర అంశాలపై సమీక్షించారు. సమావేశంలో ఆర్డీవో నవీన్, ఉప తాసీల్దార్ జాఫర్ ఉన్నారు.

రోగులకు మెరుగైన సేవలు అందించాలి

- పేట కలెక్టర్ సిక్తా పట్నాయక్

దామరగిద్ద : సఖీ కేంద్రం నిర్వాహకురాలికి సూచనలిస్తున్న కలెక్టర్

దామరగిద్ద, మార్చి 20 : ప్రభుత్వ దవాఖానల్లో రోగులకు మెరుగైన సేవలు అందించాలని పేట కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. గురువారం దామరగిద్ద ప్రభుత్వ దవాఖానను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దవాఖానలో అన్ని వార్డులను పరిశీలించి మందుల నిల్వ రిజిస్టర్ తనిఖీ చేశారు. వైద్య సిబ్బంది సకాలంలో హాజరై రోగులకు సేవలు అందించాలన్నారు. ఇటీవల కుటుంబ తగాదాలతో చెవికి గాయమైన వివాహితతో మాట్లాడారు. నిబంధనల ప్రకారం బాధితురాలికి తగిన న్యాయం, సాయం చేయాలని సఖీ కేంద్ర నిర్వాహకురాలు క్రాంతి రేఖకు కలెక్టర్ సూచించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో గ్రామీణాభివృద్ధి శాఖ, సెర్ప్ కార్యాలయ సిబ్బందితో సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో బ్యాంకు లింకేజీలో వందశాతం టార్గెట్ నాలుగు రోజుల్లో పూర్తి అయినా దామరగిద్ద మండలంలో 94 శాతం మాత్రమే ఉండటంతో ఏపీఎంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో టెక్నికల్ అసిస్టెంట్ హాజరుకాకపోవడంతో షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఎంపీడీవోను ఆదేశించారు. అనంతరం ప్రధానోపాధ్యాయుల సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ సౌభాగ్యలక్ష్మి, ఎంపీడీవో సాయిలక్ష్మి పాల్గొన్నారు.

జాతీయస్థాయి సివిల్ సర్వీసెస్ క్రీడలకు మక్తల్ వాసులు

జాతీయస్థాయి పోటీలకు వెళ్లిన అక్కాచెల్లెలు

మక్తల్, మార్చి 20 : జాతీయస్థాయి ఆలిండియా సివిల్ సర్వీసెస్ మహిళ ఖోఖో పోటీలకు మక్తల్ క్రీడానిమిత్యాలు తరలివెళ్లారని విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు గోపాలం తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మక్తల్ పట్టణానికి చెందిన నలుగురు అక్కాచెల్లెళ్లు ప్రభుత్వ ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో గత జనవరి 23, 24 తేదీల్లో సికింద్రాబాద్ జింఖాన గ్రౌండ్‌లో జరిగిన ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ మహిళా రాష్ట్ర స్థాయి ఖోఖో ఎంపికల్లో మక్తల్ పట్టణానికి చెందిన నలుగురు అక్కాచెల్లెలు రూప, దీప, శిల్ప, పుష్పలు రాష్ట్రస్థాయి సివిల్ సర్వీసెస్ క్రీడల్లో రాణించి జాతీయస్థాయి ఆలిండియా సివిల్ సర్వీసెస్ మహిళా ఖోఖో పోటీలకు తెలంగాణ జట్టుకు ఎంపికయ్యారు. ఈనెల 21 నుంచి 24వ తేదీ వరకు న్యూఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి ఆలిండియా సివిల్ సర్వీసెస్ ఖోఖో పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. ఇదే పోటీల్లో తెలంగాణ మహిళ ఖోఖో జట్టుకు రూప కెప్టెన్‌గా వ్యవహరిస్తుందని పేర్కొన్నారు. నలుగురు అక్కాచెల్లెలు జాతీయ స్థాయి ఆలిండియా సివిల్ సర్వీసెస్ మహిళా ఖోఖో పోటీల్లో పాల్గొనడం ఎంతో ఆనందదాయకమని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డితోపాటు పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

బాలానగర్, మార్చి 20 : బాలానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఉడిత్యాలలో ఇటీవల జరిగిన ఓ కారు ప్రమాదంలో గాయపడిన మహిళ చికిత్స పొందుతూ గురువారం మృతిచెందింది. ఎస్సై లెనిన్ కథనం ప్రకారం ఉడిత్యాలకు చెందిన పద్మమ్మ(55) ఈనెల 14న ఇంటి ముందు కూర్చుని ఉండగా, అదేగ్రామానికి చెందిన విక్కి కారును అజాగ్రత్తగా వెనక్కి నడిపించి పద్మమ్మను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో పద్మమ్మ తలకు, నడుములకు తీవ్ర గాయాలుకాగా ఆమెను ముందుగా షాద్‌నగర్ దవాఖానకు తరలించారు. అక్కడి నుంచి హైదరాబాద్‌లోని నిమ్స్ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతిచెందింది. మృతురాలి కుమారుడు లింగం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఏఐతో విద్యా ప్రమాణాలు మెరుగు

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, మార్చి 20 : కృత్రిమ మేధతో విద్యా ప్రమాణాలు మెరుగుపడతాయని జిల్లా సమగ్ర శిక్ష సీఎంవో డాక్టర్ బైకిని బాలుయాదవ్ అన్నారు. గురువారం కోయిలకొండ మండలం మల్కాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఏఐ ల్యాబ్‌ను ఏఎంవో శ్రీనివాస్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ప్రాథమిక విద్య బలోపేతం చేయుటకు ప్రాథమిక పాఠశాలలో వెనకబడిన 3, 4, 5 తరగతులోని సీ-గ్రేడ్ విద్యార్థులకు బేసిక్ మ్యాథ్స్, ఇంగ్లీష్ నేర్చుకోవడంతో పాటు వారిలో విద్యా ప్రమాణాల మెరుగుదలకు ఏఐ బోధన ఎంతో సహాయకారిగా పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంఈవో వెంకటాజీ, జీహెచ్ఎం మంగమ్మ, శ్రీలత, పీఎస్ హెచ్ఎం సంధ్యారాణి, సీఆర్‌పీ శంకర్‌యాదవ్ పాల్గొన్నారు.

కేసు నమోదు

నవాబ్‌పేట, మార్చి 20 : మండలంలోని కొండాపూర్‌కు చెందిన జయమ్మ, ఆమె భర్త రవి గ్రామ శివారులోని పొలంలో పనులు చేసుకుంటుండగా.. అదే గ్రామానికి చెందిన వారి దాయాదులు యాదయ్య, రాజేంద్రప్రసాద్, మంగమ్మ, చంద్రకళ అక్రమంగా వారి పొలంలోకి ప్రవేశించి దాడి చేసినందుకు గానూ వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు. పెద్దల సమక్షంలో మాట్లాడుకుందామని పిలిచి, మళ్లీ దాడి చేసేందుకు ప్రయత్నించారని ఎస్సై పేర్కొన్నారు.

ఇంటి నిర్మాణాన్ని అడ్డుకున్న వారిపై..

నవాబ్‌పేట, మార్చి 20 : మండల కేంద్రానికి చెందిన శ్రీరాములు ఇంటి నిర్మాణాన్ని అడ్డుకొని ఇబ్బందులకు గురి చేసిన మల్లేశ్‌యాదవ్, మంజుల, రాజు, నర్సింహులు, మల్లేశ్, రామకృష్ణ, చెన్నయ్యలపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు. శ్రీరాములు తన ఇంటి నిర్మాణం చేపడుతుండగా మల్లేశ్ అతడి బంధువులు అక్కడికి వెళ్లి గందరగోళం సృష్టించి దౌర్జన్యంగా పిల్లర్ గుంతలు పూడ్చి, శ్రీరాములును బూతులు తిట్టినట్లు ఎస్సై తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు.

విద్యను సద్వినియోగం చేసుకోవాలి

మహ్మదాబాద్, మార్చి 20 : విద్యార్థులు కంప్యూటర్ ఆదారిత విద్యను సద్వినియోగం చేసుకోవాలని ఏఎంవో శ్రీనివాస్ సీఎంవో బాలు యాదవ్ తెలిపారు. గురువారం మండలంలోని నంచర్ల, గాధిర్యాల్ గ్రామాల్లో ఎఫ్ఎల్ఎన్, ఏఎక్స్ఎల్, ఏఐ ల్యాబ్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎఫ్ఎల్ఎన్ లో వెనకబడిన విద్యార్థులకు ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ ప్రోగ్రాం ఎంతో ఉపయోగ పడుతుందని అన్నారు. విద్యలో వెనకబడిన విద్యార్థులకు కంప్యూటర్ ఆదారిత విద్య తో చదువులో రాణించగల్గుతారని అన్నారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఇది ఎంతో ప్రయోజనం అని అన్నారు. ఎఫ్ఎల్ఎన్, ఏఎక్సెల్,ఏఐ ల కు ప్రత్యేక ఉపాధ్యాయులను కేటాయించమని, ఈ అవకాశాన్ని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకొని అభివృద్ధిలోకి రావాలని కోరారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి రాజునాయక్, ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్, రేణుకాదేవి, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నోటిఫికేషన్ విడుదల చేయాలి

మక్తల్, మార్చి 20 : కాంగ్రెస్ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ప్రకారంగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను వెంటనే విడుదల చేసి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని బీఆర్ఎస్ నాయకుడు రామలింగం అన్నారు. గురువారం మక్తల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చడంతోపాటు, రాష్ట్రంలో నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ ప్రకారంగా వెంటనే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన నోటిఫికేషన్‌లకు పరీక్షలు పెట్టి నియామక పత్రాలు మాత్రమే ఇవ్వగలిగారని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి నోటిఫికేషన్లు విడుదల చేయకుండా ఒక్కసారి 10వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వలేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే సంవత్సరానికి 2లక్షల ఉద్యోగాలు ఇస్తామని, అదేవిధంగా విద్యార్థులకు 5లక్షల విద్యా భరోసా కార్డులు ఇస్తామని చెప్పి మోసం చేసిందన్నారు. గురుకుల పాఠశాలలో మరణించిన ప్రతి విద్యార్థి కుటుంబానికి రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను మెడలు వంచి అమలు చేయిస్తామన్నారు.

బాల్య వివాహాలు చేస్తే చర్యలు

నవాబ్‌పేట, మార్చి 20 : బాల్య వివాహాలు చేసినా, అందుకు సహకరించిన వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ కార్యదర్శి ఇందిర తెలిపారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో వివిధ చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై చట్టాలపై అవగాహన కల్పించారు. రైతుల పంటలు ఏదైనా విపత్తుల కారణంగా నష్టం వాటిల్లితే పరిహారం పొందే అవకాశం ఉందన్నారు. పంటల బీమాపై సమగ్ర సమాచారం తెలుసుకోవాలని సూచించారు. ఎవరైనా చిన్న పిల్లలను పని లో పెట్టుకున్నా, లేదా బాల్య వివాహాలు చేసినా, అందుకు సహకరించిన చర్యలు ఉంటాయని తెలిపారు. ప్రతి ఒక్క రైతు బ్యాంకు రుణాలు పొం ద వచ్చని సూచించారు. బ్యాంకు రుణాలు ఇవ్వకుం డా రైతులను వేధించే అధికారులపై కూడా చట్ట పరం గా చర్యలు తీసుకోవచ్చన్నారు. లోక్ అదాలత్ సమయంలో మీ కేసుల పరిష్కారానికి తాను అందుబాటులో ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో తాసీల్దార్ శ్రీనివాస్, ఏఎస్సై జనార్దన్, పంచాయతీ కార్యదర్శి నరేశ్, న్యాయవాధి రామకృష్ణగౌడ్, వెంకటేశ్వరప్ప పాల్గొన్నారు.

క్రీడారంగ అభివృద్ధికి పెద్దపీట

- నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి

ధన్వాడ : భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న పేట ఎమ్మెల్యే

ధన్వాడ/నారాయణపేట టౌన్,, మార్చి 20 : తెలంగాణలో క్రీడారంగ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపీట వేశారని నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో రూ.11.50లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న రేజ్లింగ్ భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ధన్వాడ మండల అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. నారాయణపేట పట్టణంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు కంటి అద్దాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పర్ణికారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు కంటి సమస్యలు ఏర్పడితే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. కంటి ఆరోగ్యం కోసం ప్రతి నిత్యం ఆకుకూరలు, కూరగాయాలు తీసుకోవాలని సూచించారు. కంటి చూపు మందగించిన విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో పేట మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివరెడ్డి, ఏఈ తరుణ్‌రెడ్డి, కేజీబీవీ ఎస్‌వో గంగమ్మ, యువజన సంక్షేమ శాఖ అధికారి వెంకటేశ్ శెట్టి, అధికారులు రవికుమార్, శ్రీనివాస్, తాసీల్దార్ సింధుజా, ఎంపీడీవో సాయిప్రకాశ్, డీఎంహెచ్‌వో సౌభాగ్యలక్ష్మి, సాయిరాం, మెడికల్ ఆఫీసర్ నర్సింహారావు, మాజీ కౌన్సిలర్ సలీం, ఆర్‌బీఎస్‌కే వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు

దేవరకద్ర రూరల్(చిన్న చింతకుంట), మార్చి 20 : అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేస్తామని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. చింతకుంట మండలం దమగ్నాపూర్‌లో గురువారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా, Mohd. Azeemuddin S/o Mohd.Fareeduddin, aged 41 years, Occ: Business, R/o H.No.1-7-171/2, Kothachervu Road, Mahabubnagar. **Applicant / Borrower,** Rehana Begum W/o Mohd.Fareeduddin, aged 64 years, Occ: Hosuse hold, R/o H.No.1-7-171/2, Kothachervu Road, Mahabubnagar. **Co-Applicant / Property holder,** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంత రములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
All that the part & Parcel of Residential House No.14-8-124/1, over plot no.49, extent 250 Sq. yards, in Sy.No. 105/1/E, situated within the limits of Christianpally, Mahabubnagar Dist.
Bounded by: East: 20ft Road, **West:** Plot No.42, **North:** Plot No.48, **South:** Plot No.50.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా, Smt. Vijaya Laxmi D